# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

# పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

# పాఠము: 3. వీరతెలంగాణ

**బోధనా పీరియడ్ల సంఖ్య : 12** **కృత్యపత్రాల సంఖ్య : 10**

---

## ఈ పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు - అభ్యసన ఫలితాలు

**I. అవగాహన ప్రతిస్పందన**

- అపరిచిత కవితను చదివి ప్రశ్నలకు జవాబులను రాయగలగాలి.
- చుక్క గుర్తున్న పద్యాలకు ప్రతిపదార్థం రాయగలగాలి.
- పేరా ఆధారంగా తప్పొప్పులను గుర్తించగలగాలి. ప్రశ్నలను తయారుచేయగలగాలి. ఖాళీలను పూరించగలగాలి.
- పేరా ఆధారంగా పరస్పరసంబంధంగల అంశాలను జోడించగలగాలి.

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత**

**స్వీయరచన**

- వీర తెలంగాణ పాఠం సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలగాలి.

**సృజనాత్మకత**

- తెలంగాణ తల్లి గొప్పదనం వివరిస్తున్నట్లుగా ఏకపాత్రాభినయానికి మాటలు / ఆత్మకథను రాయగలగాలి.

**III. భాషాంశాలు (పదజాలం)**

- ఇచ్చిన పదాలతో సొంతవాక్యాలు, అడిగిన పదాలకు నానార్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, సూచించిన వాటికి పర్యాయపదాలు రాయగలగాలి.

**వ్యాకరణాంశాలు**

- అడిగిన పదాలను విడదీసి / కలిపి సంధిని గుర్తించగలగాలి. ఇచ్చిన పదాలకు విగ్రహవాక్యాలు / సమాసాలు రాయగలగాలి.
- ఛేకానుప్రాస అలంకారం అవగాహన చేసుకొని సొంతంగా ఉదాహరణలు తయారుచేయగలగాలి. ఛేకానుప్రాస వాక్యాల్ని గుర్తించగలగాలి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

## పాఠం పేరు : 3. వీరతెలంగాణ 21వ కృత్యపత్రము

---

**I. అవగాహన - ప్రతిస్పందన**

**1) కింది పేరాను చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులను రాయండి.**

తెలంగాణ వీరుల పురిటిగడ్డ. ఎందరో యోధులు తెలంగాణ విముక్తి కోసం తుదిశ్వాస వరకు పోరాడారు. దుర్మార్గులైన రజాకార్ల అరాచకత్వాన్ని ఎదిరించిన రణక్షేత్రం తెలంగాణ. అటువంటి నేల అస్తిత్వ పరిరక్షణ కోసం తెలంగాణ ప్రజాసమూహం తమదైన పద్ధతుల్లో ధిక్కారస్వరం వినిపించింది. ఆయుధం ధరించి పోరాడినవారు కొందరైతే అక్షరాయుధంతో పోరాడినవారు మరికొందరు. సాహితీయోధుడు డా॥ దాశరథి కృష్ణమాచార్య ప్రత్యక్షంగా పోరాటంలో మమైకమౌతూనే తెలంగాణ ధైర్యసాహసాలను పద్యాలలో ప్రశంసించాడు. వీరుల త్యాగాలను స్మరించడం, తెలంగాణ తల్లి ఔన్నత్యాన్ని కీర్తించడం, స్వస్థానాభిమానాన్ని ప్రేరేపించడమే ఈ పాఠ్యభాగ ఉద్దేశం.

అ) పేరాలో తెలంగాణను రణక్షేత్రం అని ఎందుకన్నారు?

జ. ____________________

ఆ) పాఠం ఉద్దేశమేమిటి?

జ. ____________________

ఇ) ధిక్కారస్వరం వినిపించడం అంటే మీకేమర్థమైందో రాయండి.

జ. ____________________

ఈ) దాశరథి కృష్ణమాచార్య ప్రత్యేకత తెలుపండి.

జ. ____________________

**II. స్వీయరచన**

**1) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులను రాయండి.**

అ) దాశరథి కృష్ణమాచార్య గూర్చి రాయండి.

____________________

____________________

____________________

____________________

____________________

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు
## 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)
## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

### పాఠం పేరు : 3. వీరతెలంగాణ 22వ కృత్యపత్రము

---

### I. అవగాహన - ప్రతిస్పందన

**1) కింది పేరాను చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులను రాయండి.**

సముద్రం ఉప్పొంగుతుండగా చూసేవారు అరుదుగా ఉంటారు. సముద్రం చెలియలికట్ట దాటడం ఎవరూ ఊహించలేరు. కాని తెలంగాణ నేల ఈ అరుదైన పరిణామాలను, అద్భుతాలను ప్రపంచానికి చూపెట్టింది. తెలంగాణ నేలమీద జరిగిన నిజాం విముక్తి ఉద్యమంలో తెలంగాణ ప్రజలు సముద్రంలో అలల మాదిరిగా ఉవ్వెత్తున ఉప్పొంగి ఎగిశారు. ఆ హోరును, తెలంగాణ వీరుల తిరుగుబాటు జోరును, మహోన్నత త్యాగాల తీరును దాశరథి పద్యాల్లో విని ఉత్తేజితులం కావడానికి... ఈ పాఠంలోకి పయనిద్దాం...

అ) ఏది అరుదైన విషయం అని పేరాలో చెప్పబడింది.

జ. ______________________________

ఆ) తెలంగాణ నేల విశిష్టత ఏమిటి?

జ. ______________________________

ఇ) తెలంగాణ ప్రజలను దేనితో పోల్చారు?

జ. ______________________________

ఈ) పాఠంలో కొనసాగిన 'జోరు' ఏమిటి?

జ. ______________________________

ఉ) దాశరథి పద్యం చదివితే ఏం జరుగుతుంది?

జ. ______________________________

### II. పదజాలం

**1) పాఠం చదివి కింది పదాలకు అర్థాలను రాయండి.**

అ) నవోదయం = ______________  ఉ) దంష్ట్రిక = ______________

ఆ) సౌదామిని = ______________  ఊ) శ్రావణాభ్రము = ______________

ఇ) భానువు = ______________  ఋ) కుతుకలు = ______________

ఈ) కృపాణము = ______________

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

**పాఠం పేరు : 3. వీరతెలంగాణ** **23వ కృత్యపత్రము**

---

**I. అవగాహన - ప్రతిస్పందన**

**1) కింది పద్యం చదివి భావం ఆధారంగా ఖాళీలను పూరించండి.**

తల్లీ! నీ ప్రతిభా విశేషములు భూతప్రేత హస్తమ్ములన్<br>
దుల్లెన్ కొన్ని తరాల దాక! ఇపుడద్దుల్ వోయె; సౌదామనీ<br>
వల్లీ పుల్ల విభావళుల్ బ్రతుకు త్రోవల్ జూపు కాలమ్ములున్<br>
మళ్ళెన్ స్వచ్ఛ తరోజ్జ్వల ప్రథమ సంధ్యా భానువేతెంచెడిన్

అ) తెలంగాణ తల్లి గొప్పదనపు విశేషాలు కొన్ని తరాలు ________________ చేతిలో చిక్కాయి.

ఆ) మెరుపు తీగల కాంతిరేఖలు ________________ చూపే కాలం వచ్చింది.

ఇ) స్వచ్ఛ ________________ ఉదయించాడు.

ఈ) ఇపుడు ________________ తొలగిపోయాయి.

ఉ) ఈ పద్యానికి ________________ శీర్షిక సరిపోతుంది.

**II. స్వీయరచన**

**1) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులను రాయండి.**

అ) "తెలంగాణ గొప్పతనపు విశేషాలు కొన్ని తరాలవరకు దుర్మార్గుల చేతిలో చిక్కుకొన్నాయి" అన్న కవి మాటలను మీరెట్లా సమర్థిస్తారు

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

ఆ) తెలంగాణాలో సంధ్యాభానువు మొదటిసారి ఉదయించాడని కవి ఎందుకన్నాడు?

ఇ) బతుకు తోవ చూపే కాలం రావడం అంటే ఏమిటి?

ఈ) తెలంగాణ శంఖ మహాధ్వని ఈ భూమండలమంతా ఎందుకు ప్రతిధ్వనించింది?

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

**పాఠం పేరు : 3. వీరతెలంగాణ** **24వ కృత్యపత్రము**

---

**I. అవగాహన - ప్రతిస్పందన**

1) కింది పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యం రాయండి.

తెలగాణమ్మున గడ్డిపోచయును సంధించెన్ కృపాణమ్ము! రా
జలలాముం దనువాని పీచమడచన్ సాగించె యుద్ధమ్ము! భీ
తిలిపోయెన్ జగమెల్ల యేమియగునో తెల్యంగరాకన్! దిశాం
చలముల్ శక్రధనుఃపరంపరలతో సయ్యాటలాడెన్ దివిన్'

తాత్పర్యం :

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

## II. స్వీయరచన

**1) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులను రాయండి.**

అ) 'తెలగాణమ్మున గడ్డిపోచయును సంధించెన్ కృపాణమ్ము' అని దాశరథి ఎందుకన్నాడు?

అ) 'తెలంగాణ నేలలో ఎంత బలం ఉన్నదో కదా!' అని కవి ఎందుకన్నాడు?

ఇ) నవోదయం రావడమంటే మీరేమని అనుకుంటున్నారు?

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

## పాఠం పేరు : 3. వీరతెలంగాణ 25వ కృత్యపత్రము

---

**I. అవగాహన - ప్రతిస్పందన**

1) కింది పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యం రాయండి.

తెలగాణా! భవదీయ పుత్రకులలో తీంట్రించు వైప్లవ్య సం
చలనమ్మూరక పోవలేదు! వసుధా చక్రమ్ము సారించి ఉ
జ్జ్వల వైభాతిక భానునిన్ పిలిచి దేశంబంతటన్ కాంతి వా
ర్ధులు నిండించిరి, వీరు వీరులు పరార్థుల్ తెల్గుజోదుల్ బళా!

తాత్పర్యం :

_______________

_______________

_______________

_______________

## II. స్వీయరచన

**1) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులను రాయండి.**

అ) తెలంగాణ వీరుల ప్రత్యేకత ఏమిటి?

అ) బ్రతుకు ఎప్పుడు దుర్భరమౌతుంది?

ఇ) ఆకాశాన జెండాలు రెపరెపలాడడం దేనికి సంకేతం?

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

**పాఠం పేరు : 3. వీరతెలంగాణ** **26వ కృత్యపత్రము**

### అభ్యాస ప్రశ్నలు

**I. అవగాహన - ప్రతిస్పందన**

**1) కింది కవితను చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులను రాయండి.**

తోటమాలి బలిదానం చేస్తేనే
పువ్వులు పరిమళాల నీనగలవు
మానవుడు కలవాలి మానవుణ్ణి
తిడితే ఏం లాభం కనిపించని దేవుణ్ణి
ఆకాశానికి శోభ చందమామ
మిణుగురుతో విద్యుత్కాంతులు ప్రసరించవు
మారాలి నేటి నాటువ్యక్తి
కాకుంటే లే దెన్నటికి విముక్తి
మానవునికి మానవుడే ధ్యేయం
మానవత్వమే మానవజాతికి శ్రేయం
చరిత్రలు మన ఉనికికి కావు ప్రమాణం
ధరిత్రిని వెనక్కి నెట్టి చేయాలి ప్రయాణం

**(కవిరాజ మూర్తి)**

అ) పూలు ఎప్పుడు తమ పరిమళాలను వెదజల్లగల్గుతాయి?

జ. ______________________________

ఆ) ఎవరిని తిట్టగూడదు?

జ. ______________________________

ఇ) ఎవరు మారాలి? ఎందుకు మారాలి?

జ. ______________________________

ఈ) మానవుడు ఏవిధంగా ప్రయాణం చేయాలి?

జ. ______________________________

ఉ) పై కవితకు శీర్షిక నిర్ణయించండి.

జ. ____________________

ఊ) పై కవితను రాసింది ఎవరు?

జ. ____________________

**2) కింది పేరాను చదువండి. ఇచ్చిన వాక్యాలలో తప్పొప్పులను '×', '✓' లతో గుర్తించండి.**

శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం కోసం అయోధ్య తనను తాను అలంకరించుకున్నది. నగరమంతా ఆనందశోభ తాండవిస్తుంది. ఇది చూసిన మంథర కళ్ళలో నిప్పులు పోసుకున్నది. కైకేయి అత్తవారింటికి వచ్చినప్పుడు అరణపుదాసి మంథర. పరుగున వెళ్ళి పట్టాభిషేక విషయం కైకేయికి చెప్పింది. కైకేయి ఆనందించి, మంథరకు విలువైన బహుమానాన్ని ఇచ్చింది.

అ) అయోధ్య సర్వాంగ సుందరంగా అలంకరించబడింది. ( )

ఆ) మంథర చాలా సంతోషించింది. ( )

ఇ) కౌసల్య అత్తవారింటికి వచ్చినపుడు అరణపుదాసి మంథర. ( )

ఈ) కైకేయి పట్టాభిషేక వార్త విని సంతోషించింది. ( )

ఉ) పట్టాభిషేకం లక్ష్మణునికి జరగనున్నది. ( )

## మూల్యాంకన ప్రశ్నలు

**1) కింది పేరాను చదువండి. ఏవేని ఐదు ప్రశ్నలను తయారుచేయండి.**

మంచి పనులన్నిటికీ మూలం క్రమశిక్షణయే! క్రమశిక్షణ గలవారు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు. ప్రతి పనిని చిత్తశుద్ధితో నిర్వర్తించి పూర్తిచేస్తారు. క్రమశిక్షణ బాల్యం నుండి అలవడితేనే సంస్కారవంతమైన ప్రవర్తన ఏర్పడుతుంది. చదువుకునే పిల్లలకు క్రమశిక్షణ తప్పనిసరి. క్రమశిక్షణ లేని విద్యాభ్యాసం వాసనలేని పువ్వు వంటిది. క్రమశిక్షణతో నడుచుకుంటేనే భావిజీవితం ఫలవంతంగా ఉంటుంది. సమయపాలన, పెద్దలను గౌరవించడం, మంచిగా మాట్లాడడం, పరిశుభ్రంగా ఉండడం మున్నగు విషయాలన్నీ క్రమశిక్షణాయుత జీవితంలోని కీలకాంశాలే!

అ) ____________________

ఆ) ____________________

ఇ) ____________________

ఈ) ____________________

ఉ) ____________________

**పాఠం పేరు : 3. వీరతెలంగాణ** **27వ కృత్యపత్రము**

## అభ్యాస ప్రశ్నలు

**I. స్వీయరచన**

1) కింది ప్రశ్నకు జవాబు రాయండి.

అ) వీర తెలంగాణ పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

## మూల్యాంకన ప్రశ్నలు

**1) కింది ప్రశ్నకు జవాబు రాయండి.**

అ) "తెలంగాణ వీరులకు పుట్టినిల్లు" పాఠం ఆధారంగా సమర్థించండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

**పాఠం పేరు : 3. వీరతెలంగాణ** **28వ కృత్యపత్రము**

### అభ్యాస ప్రశ్నలు

**I. సృజనాత్మకత**

**1) కింది ప్రశ్నకు జవాబు రాయండి.**

అ) తెలంగాణ తల్లి తన గొప్పదనాన్ని వివరిస్తున్నట్లుగా ఏకపాత్రాభినయానికి మాటలు రాయండి. (లేదా) ఆత్మకథ రాయండి.

# మూల్యాంకన ప్రశ్నలు

**1) కింది ప్రశ్నకు జవాబు రాయండి.**

అ) చెట్టు తన ఉపయోగాలను తెలుపుతున్నట్లుగా ఆత్మకథ రాయండి.

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

**పాఠం పేరు : 3. వీరతెలంగాణ** **29వ కృత్యపత్రము**

### అభ్యాస ప్రశ్నలు

**I. పదజాలం**

**1) కింది వాక్యాలు చదువండి. గీతగీసిన పదాల అర్థాలనుపయోగించి సొంతవాక్యాలను రాయండి.**

అ) గాలికి ఊగుతున్న పువ్వులు చిగురుటాకులతో సయ్యాటలాడుతున్నాయి.

______________________________

ఆ) స్వాతంత్ర్యోద్యమం బ్రిటిష్ వారి గుండెల్లో కల్లోలం రేపింది.

______________________________

ఇ) వీరులెప్పుడూ ప్రాణాలను అర్పించడానికి వెనుకాడరు.

______________________________

ఈ) దిక్కు తోచనప్పుడు అయోమయంలో పడుతాం.

______________________________

**2) కింది పదాలకు నానార్థాలను రాయండి.**

అ) ఉదయము : __________ __________

ఆ) ఆశ : __________ __________

ఇ) అభ్రము : __________ __________

**3) కింది వాక్యాల్లో గీత గీసిన పదాలకు పర్యాయపదాలను రాయండి.**

అ) మురళీరవము మానసిక ఆహ్లాదాన్నిస్తుంది.

__________ __________

ఆ) రుద్రమదేవి కృపాణముతో శత్రువులను చెండాడింది.

__________ __________

ఇ) జలధి అనేక జీవరాశులకు నిలయం.

__________ __________

ఈ) జాతీయ జెండాను గౌరవించాలి.

____________________ ____________________

ఉ) హనుమంతుడు సముద్రాన్ని లంఘించాడు.

____________________ ____________________

## మూల్యాంకన ప్రశ్నలు

**1) కింది వాక్యాలు చదివి గీతగీసిన పదాలకు సరైన అర్థాలను గుర్తించండి.**

అ) ఆకాశంలో వర్షం పడటానికి ముందు సౌదామని మెరిసింది. ( )

A) మేఘం B) మెరుపు C) వర్షం D) వడగండ్లు

ఆ) భానుడు తూర్పున ఉదయిస్తాడు. ( )

A) చంద్రుడు B) మొక్క C) సూర్యుడు D) నక్షత్రం

ఇ) మనమంతా వసుధ పై నివసిస్తున్నాం. ( )

A) భూమి B) సుముద్రం C) ఆకాశం D) పాతాళం

**2) కింది పదాలనుపయోగించి సొంతవాక్యాలను రాయండి.**

అ) బతుకుతోవ : ______________________________

ఆ) సవాలు : ______________________________

ఇ) సయ్యాట : ______________________________

ఈ) నవోదయం : ______________________________

**3) కింది వ్యుత్పత్త్యర్థాలకు సమానమైన పదాన్ని గుర్తించండి.**

అ) జలములు దీనిచే భరించబడును. ( )

A) ఆకాశం B) భూమి C) జలధి D) అగ్ని

ఆ) వీరత్వం గలవాడు. ( )

A) వీరుడు B) ధీరుడు C) పిరికివాడు D) తుంటరి

ఇ) నీటి నుండి పుట్టినది. ( )

A) జిలేబి B) చెట్టు C) దేవనది D) జలేజము

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

# పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

## పాఠం పేరు : 3. వీరతెలంగాణ 30వ కృత్యపత్రము

### అభ్యాస ప్రశ్నలు

**I.** వ్యాకరణాంశాలు

**1)** కింది పదాలను విడదీసి రాసి సంధి పేరు రాయండి.

అ) జగమెల్ల = ________ + ________ = ________________

ఆ) సయ్యాటలాడెన్ = ________ + ________ = ________________

ఇ) దారినిచ్చిరి = ________ + ________ = ________________

ఈ) ధరాతలమెల్ల = ________ + ________ = ________________

ఉ) దిశాంచలము = ________ + ________ = ________________

ఊ) శ్రావణాభ్రము = ________ + ________ = ________________

ఋ) మేనత్త = ________ + ________ = ________________

**2)** కింది పదాలకు విగ్రహవాక్యాలు రాసి సమాసం పేరు రాయండి.

అ) కాకతీయుల కంచుగంట = ____________________, ____________

ఆ) కల్యాణ ఘంటలు = ____________________, ____________

ఇ) బ్రతుకు త్రోవ = ____________________, ____________

ఈ) మహారవము = ____________________, ____________

ఉ) వికారదంష్ట్రలు = ____________________, ____________

ఊ) కాంతివార్ధులు = ____________________, ____________

ఋ) తెలంగాణ రాష్ట్రం = ____________________, ____________

ౠ) మతపిశాచి = ____________________, ____________

**3)** హల్లుల జంట అర్థభేదంతో వెంటవెంటనే వాడబడితే దానిని ఛేకానుప్రాస అలంకారం అంటారు.

ఉదా॥ అరటి తొక్క తొక్కరాదు.

ఇట్లాంటి ఉదాహరణలు మరో రెండు తయారుచేయండి. పాఠంలో వెతకండి.

అ) ________________________________________

ఆ) ________________________________________

# మూల్యాంకన ప్రశ్నలు

**1) కింది పదాలను విడదీసి రాసి సంధి పేరు రాయండి.**

అ) నవ + ఉదయం = ____________ = ____________

ఆ) యుద్ధము + ఆడి = ____________ = ____________

ఇ) శ్రావణ + అభ్రము = ____________ = ____________

ఈ) గెల్చితిమి + అమ్మ = ____________ = ____________

**2) కింది పదాలు ఏ సమాసానికి చెందినవో గుర్తించండి.**

అ) కోటి తెలుగు కుర్రలు ( )

A) ద్వంద్వం B) ద్విగువు C) రూపకం D) వి.పూ.క.స.

ఆ) కాంతివార్ధి ( )

A) వి.పూ.క.స. B) రూపకం C) ద్విగువు D) ద్వంద్వం

ఇ) కల్యాణ ఘంటలు ( )

A) రూపకం B) చతుర్థీ తత్పురుష C) ప్రథమా తత్పురుష D) ద్వంద్వం

ఈ) భుజాబలం ( )

A) ప్రథమా తత్పురుష B) షష్ఠీతతర్పురుష C) ద్వితీయాతత్పురుష D) ద్విగువు

**3) కింది వాక్యాల్లో ఛేకానుప్రాస అలంకార వాక్యాల్ని గుర్తించండి.**

అ) A) నిరయంబైన నిబంధమైన ధరణీ నిర్మూలనంబైన ( )

B) గుడ్డేల్గు లెక్క నమల్క మింగ జూస్తుంది

C) కాంతివార్ధులు నిండించిరి

D) వీరు వీరులు పరార్థుల్

ఆ) A) సంసార సాగరం కష్టం ( )

B) ఎండకుకాలు కాలుతుంది

C) నాడు నేడును తెలంగాణ మోడలేదు

D) రాజు రివాజులు బూజు పట్టగన్

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

## పాఠము: 4. కొత్తబాట

**బోధనా పీరియళ్ళ సంఖ్య : 12** **కృత్యపత్రాల సంఖ్య : 10**

---

### ఈ పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు - అభ్యసన ఫలితాలు

**I. అవగాహన ప్రతిస్పందన**

- పాఠం చదివి పేరాల ఆధారంగా పట్టిక నింపడం, పేరా చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయగలగడం,

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత**

**స్వీయరచన**

- అక్క మాటల్లోని ఆంతర్యం రాయగలగడం, నక్కలు అదునుగాస్తున్న జాడలు కనబడుతున్నవి అంటే ఏమర్థమైందో రాయగలగడం, గ్రామంలోని ప్రకృతిని, ఊరి ప్రత్యేకతలను గురించి రాయగలగడం, చెరువుల ప్రాముఖ్యత గురించి రాయగలగడం. అట్లే పాఠం ఆధారంగా పల్లెల్లో వచ్చిన మార్పుల్ని పది వాక్యాల్లో విశ్లేషించి రాయగలగడం.

**సృజనాత్మకత**

- పల్లె సౌందర్యాన్ని వర్ణిస్తూ, అట్లే పల్లెల్లోని పచ్చని పంటపొలాల్ని వర్ణిస్తూ పది పంక్తుల వచనకవితలు రాయగలగడం.

**III. భాషాంశాలు (పదజాలం)**

- గీత గీసిన పదాలను సొంతవాక్యాల్లో ప్రయోగించగలగడం, వాక్యాల్లోని పర్యాయపదాలను గుర్తించి కింద గీతలు గీయడం, ప్రకృతులు, వికృతులు వేరుచేసి రాయగలగడం, ఇచ్చిన జాతీయాలను ఏ అర్థంలో వాడతారో తెలపగలగడం.

**వ్యాకరణాంశాలు**

- సంధి పదాలను విడదీసి సంధులను గుర్తించడం, ఇచ్చిన వృద్ధిసంధి పదాలను విడదీసి సంధి జరుగుతున్న తీరుతెన్నులు పూర్తిగా గ్రహించగలగడం చేయాలి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

# పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

## పాఠం పేరు : 4. కొత్తబాట — 31వ కృత్యపత్రము

**I. అవగాహన - ప్రతిస్పందన**

**1) కింది పేరాను చదువండి. ఇచ్చిన ఖాళీలను పూరించండి.**

మార్కెట్‌కు వెళ్ళే మార్గం పక్కన ఇళ్ళున్నాయి. వాటిలో కొన్ని గట్టి ఇటుకలతో నిర్మింపబడ్డాయి. గోడలకు వెల్లవేసి ఉన్నది. వసారా గోడలపై ఆకర్షణీయమైన పూలు చిత్రించబడి ఉన్నాయి. మరికొన్ని ఇళ్ళు మట్టితో నిర్మింపబడ్డాయి. ఆ ఇళ్ళకు చిరిగిన తాటియాకుల కప్పు ఉన్నది. చిన్న, పెద్ద, ఇళ్ళలోను, పేదల, ధనికుల ఇళ్ళలోను, అన్ని ఇళ్ళలోను ప్రవేశద్వారం ప్రక్క కుండీలో తులసిమొక్క ఉన్నది. పసిపిల్లలు, ఊరకుక్కలతోపాటు దుమ్ములో ఆడుతున్నారు. స్త్రీలు బియ్యం కడుగుతూ, ఆ కడిగిన నీటిని సందులో పోస్తున్నారు.

అ) ఈ పేరా దేని గురించి తెలియజేస్తుంది? ______

ఆ) వెల్లవేయడం అంటే? ______

ఇ) తాటి ఆకుల కప్పు గలవి ______

ఈ) పసిపిల్లలు కలిసి ఆడుతున్నది ______

ఉ) అక్కడ అన్ని ఇండ్లలో సాధారణంగా కనిపించేది ______

**II. స్వీయరచన**

**1) కింది ప్రశ్నకు ఐదేసి వాక్యాల్లో జవాబును రాయండి.**

అ) కొత్తబాట పాఠ్యభాగ రచయిత గురించి రాయండి.

______

______

______

______

______

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

**పాఠం పేరు : 4. కొత్తబాట** **32వ కృత్యపత్రము**

---

## I. అవగాహన - ప్రతిస్పందన

**1) కింది పేరాను చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులను రాయండి.**

ఈ 'కొత్తబాట' గురించి డా॥ పి.యశోదారెడ్డి మాట్లాడుతూ "ఈ కథ తెలంగాణ మాండలికంలో వ్రాయబడింది. అక్కాతమ్ముళ్ళిద్దరూ బస్సుదిగి అక్కడి నుండి ఎద్దుల బండిలో వాళ్ళ ఊరి వరకు ప్రయాణం చేసిన రెండు గంటల్లో రెండు తరాలకు జరిగిన ఘర్షణ, సాధించిన విజయాలు సప్రమాణంగా ప్రదర్శింపబడ్డాయి. ఈ సంభాషణలో ఎన్నో సాంఘిక దురాచారాలు తడమబడ్డాయి. భాష తెలంగాణ మాండలికాన్ని జీర్ణించుకొని, ఆ జాతీయాన్ని, జీవనరీతిని, నుడికారాన్ని ప్రదర్శిస్తుం"దని చెప్పింది. ఆ కొత్తబాటలో మనం నడక మొదలు పెడుదాం.

అ) ఈ కథలో ప్రదర్శించబడిన విషయాలేవి?

జ. ______________________________

ఆ) డా॥ యశోదారెడ్డి ఈ మాటలు దేని గురించి చెప్పారు?

జ. ______________________________

ఇ) సంభాషణ ఎవరెవరికి మధ్య జరిగింది?

జ. ______________________________

ఈ) ఇందులో కొత్తబాట అంటే ఏం అర్థమైంది?

జ. ______________________________

ఉ) రచయిత్రి అన్నదాని ప్రకారం తెలంగాణ మాండలికంలో భాష ప్రదర్శిస్తున్నది ఏమిటి?

జ. ______________________________

## II. పదజాలం

**1) పాఠం చదువండి. ఇచ్చిన వివరణలకు సరిపడు జాతీయాలు, సామెతలను పాఠంలో నుండి గుర్తించి రాయండి.**

అ) పట్టిన పట్టు విడువకుండా వెంటపడేవాడు : ______________________________

ఆ) మొదలు పెట్టగానే పూర్తయ్యేనా? : ______________________________

ఇ) దొరకని వాటిని వెదకడం వంటిది : ______________________________

ఈ) కళ్ళముందు కనిపించేదాన్ని లేదని చెప్పినట్లు : ______________________________

ఉ) మోసగించడం : ______________________________

ఊ) ప్రమాదాన్ని ఆహ్వానించడం : ______________________________

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

# పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

## పాఠం పేరు : 4. కొత్తబాట 33వ కృత్యపత్రము

---

## I. అవగాహన - ప్రతిస్పందన

**1) కింది పేరాను చదువండి. ఇచ్చిన వాక్యాలలో తప్పొప్పులను 'x', '✓' లతో గుర్తించండి.**

"అక్కా! ఇది ఈగ కాలం కాదె! పూలకాలం, ఎన్నెల మాసం, తియ్యటి తీపుల దినం, ఏమనుకున్నవో? ఎక్కడ జూసిన కమ్మటి వాసన, ఇన సొంపైన రొద, పండాకు రాలంగ అడవి అంత పసరాకు పోషాకులు తొడ్గి సోకులు పోతుండది. ఆ మోదుగు వనం జూడు! పెయి అంతపుల్కరిచ్చినట్లు మొగ్గదొడిగి, ఎర్రగపూసి, కొత్తబాటకు మంగళార్తులు పడ్తున్న ముత్తైదలోలె సాళ్ళ సాళ్ళగ నిలవడ్డవి. ఆ పొంటె ఉన్న మద్దుల జరవార జూడు! ఎంత ఎత్తుకు ఎదిగినవో? కొటారి కొమ్మలల్ల తేనెతెట్టెలన్ని పిక్కటిల్లంగ తేనెలు ఎట్ల నింపుకొన్నవో? ఏందే? అక్కా! ఉల్కవు? పల్కవు?

అ) ఈ మాటలంటున్నది అక్క ( )

ఆ) సోకులు పోతున్నది అడవి ( )

ఇ) అది ఈగకాలం ( )

ఈ) మోదుగవనం మంగళారతులు పడ్తున్న ముత్తైదులోలె ఉన్నది ( )

ఉ) కొటారి కొమ్మలల్ల తేనెతెట్టెలున్నవి ( )

## II. స్వీయరచన

**1) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులను రాయండి.**

అ) 'అక్కడక్కడ నక్కలు అదునుగాస్తున్న జాడలు కనబడ్తున్నవి' అంటే మీకేం అర్థమైంది?

_______________________________________________

_______________________________________________

_______________________________________________

_______________________________________________

_______________________________________________

ఆ) మీ ఊరి పొలిమేరల్లో ప్రకృతి ఎట్లా ఉంటుందో చెప్పండి?

ఇ) "సెవ్వు మీద పేను వార్తైనా?" అంటే మీకేమి అర్థమైంది?

ఈ) మీరు ఎప్పుడైనా ఎక్కడికైనా నడుచుకుంటూ పోతారా? పోయేటప్పుడు ఏమేం గమనిస్తారో చెప్పండి?

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు
## 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)
## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

### పాఠం పేరు : 4. కొత్తబాట 34వ కృత్యపత్రము

---

**I. అవగాహన - ప్రతిస్పందన**

**1) కింది పేరాను చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులను రాయండి.**

పెండ్లి సూపుల నాడు పిలగాణోళ్ళు పెండ్లి పిల్లను గోటికొన నుండి శికెళ్ళ జూసినట్లు నేను మా ఊరిని జూడవట్టిన. నా కంటి ఎదురుంగనె రచ్చకట్ట. కందెరుగని మణుసులోలె మా రచ్చకట్ట రాగి చెట్టు రొండు ఒకదాన్నిడ్సి ఇంగోటి ఉండదన్నట్లు ఒకదానికోటి తోడంట దీటుగ నిలవడ్డవి. అదేం సిత్రమో? గని ఈసారి సూదు సూదు మంట మా రచ్చకట్ట కింద అన్ని చెప్పులె కుప్పలైనవి. ఎప్పటి తీర్గ! ముచ్చెలకన్న కిందై వోరగ గూసుండె మణుసులు మట్కు కాన్రాలేదు. ఇదేం ముంచుకొచ్చె మా ఊరికి? ఇది కలనా? మాయనా? అంట నిదానిచ్చి చూసెట్యాళ్ళకు వాళ్ళల్ల ఒగరో ఇద్దరో రచ్చమీద కూసున్నట్లు గానొచ్చిన్రు. నా కండ్లను నాకే నమ్మబుద్ధిగాలేదు. రొండు జేతుల బాగ నల్పుకొని మళ్ళ జూసిన గూడ అదే నిలుకడై నిలవడి నిజం అని తోసింది.

అ) ఈ పేరాలో ఒకదానికొకటి విడదీయలేని సంబంధం కలవి ఏవి?

జ. ______________________________

ఆ) అక్క ఇది కలా నిజమా? అని ఆశ్చర్యపోవడానికి కారణం ఏమిటి?

జ. ______________________________

ఇ) ఎప్పటి తీరుగా అక్కకు ఊల్లో కనిపించనిదేమిటి?

జ. ______________________________

ఈ) అక్క... వాళ్ల ఊరిని చూస్తున్న విధానాన్ని దేనితో పోల్చింది?

జ. ______________________________

ఉ) అందర్నీ సమానంగా చూసే బుద్ధి కలిగిందని అక్క ఎవర్ని మెచ్చుకుంది?

జ. ______________________________

**II. స్వీయరచన**

**1) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులను రాయండి.**

అ) చెరువుల ప్రాముఖ్యత ఏమిటి?

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

అ) "తన కాళ్ళ మీద తను నిలబడటం" అంటే ఏమిటి? చర్చించండి.

ఇ) మీ ఊర్లో రచ్చబండ / గ్రామ సచివాలయం ఉన్నదా? అక్కడ ఎవరెవరు ఏయే విషయాల గురించి మాట్లాడుతారు?

ఈ) నాటి నేటి ఆచార వ్యవహారాల్లో తేడాలు ఉన్నాయా? ఏమిటవి?

ఉ) 'ఎంత చెడ్డగని, ఎంత బాగా బతికినగని ఇంకోని ఆసరాతోటి మంది భుజాలెక్కి నడువకుండ పయినం సాగితే సాలు' అన్న అక్క మాటల్లోని ఆంతర్యం ఏమిటి?

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

# పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

## పాఠం పేరు : 4. కొత్తబాట — 35వ కృత్యపత్రము

---

## I. అవగాహన - ప్రతిస్పందన

**1) కింది పేరాను చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులను రాయండి.**

"అక్కా! ఆ కుటిలవాజి అనుమంతరాయుడు, కద్దుల ఇసం నాల్కెన తీపి తోటి నగుకుంట గొర్రె దాటుమంది గొంతులకు ఉరులు దగిలిస్తుంటె నక్కతంతుల సింగోటం ఉన్నది లేంది దప్తురంల ఎక్కిస్తుండె. ఇంగ ఇప్పుడు కండ్లు దెర్సిన జనం వాళ్ళ కన్న రొండాకులు ఎక్కువ జదివినట్లు ఆ తంత్రాలన్ని పురుట్లనె పుట్కుమనిపిస్తుండరు. లేకుంటె ఏందట? ఎన్నాళ్ళంట వీళ్ళ చెప్పుకింద తేళ్ళ తీర్గ అణిగి మణిగి ఉంటరు? సన్నకారు మంది అంత ఇప్పుడు అయిందానికి కానిదానికి కయ్యాలకు దిగి కుస్తిపట్లు పట్టి నెత్తురు కండ్ల జూస్కోని పంచాయితిల పడి ఆ పంచాయితిదార్లకు అప్పు సప్పు జేసి దండుగలు గట్టుకం లేదు. ఏ వాడన పంచాయితి ఆ వాడనె తీర్పులు జరుగుతుండవి.

| | | | |
|---|---|---|---|
| అ) ఈ మాటలంటున్నది? | (   ) | i) | అనుమంతరాయుడు |
| ఆ) అయిందానికి కానిదానికి కయ్యానికి దిగేది? | (   ) | ii) | సింగోటం |
| ఇ) గొర్రె దాటుమంది గొంతులకు ఉరి బిగిస్తున్నది..? | (   ) | iii) | సన్నకారు మంది |
| ఈ) ఇప్పుడిప్పుడే కండ్లు తెరిసింది..? | (   ) | iv) | తమ్ముడు |
| ఉ) ఉన్నది లేంది దప్తురంల ఎక్కించేది..? | (   ) | v) | జనం |

## II. స్వీయరచన

**1) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులను రాయండి.**

అ) మీ గ్రామంలోని ప్రకృతిని లేదా మీ ఊరి ప్రత్యేకతలను గురించి రాయండి.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

అ) 'కద్దుల ఇసం నాల్కెన తీపి' అంటే మీరేం అర్థం చేసుకున్నారు?

ఇ) "కళదప్పిన ఇల్లు" ఎట్లా ఉంటుంది?

ఈ) మీ పరిసర ప్రాంతాల్లో పిల్లల రూపురేఖలు, వేషధారణ ఎట్లా ఉంటాయి?

ఉ) 'నల్గురు నడిసిందె బాట' అనడంలోని ఆంతర్యం ఏమిటో రాయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

**పాఠం పేరు : 4. కొత్తబాట** **36వ కృత్యపత్రము**

---

### అభ్యాస ప్రశ్నలు

**I. అవగాహన - ప్రతిస్పందన**

**1) కింది పేరాను చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులను రాయండి.**

పల్లెసీమకు పట్టుకొమ్మలాగ మారుమూల గిరిజన గ్రామమైన కొండాపూర్ ఆదర్శంగా నిలిచింది. వరంగల్ రూరల్ (కాకతీయ) జిల్లా నల్లబెల్లి మండలానికి 18 కిలోమీటర్ల దూరాన ఉన్న కొండాపూర్ చుట్టూ దట్టమైన అడవిమధ్య నిలిచిన అటవీ గ్రామం. ఇక్కడ 1945లో ప్రత్యేక గ్రామపంచాయితీ ఏర్పడింది. 2007 డిసెంబర్ 5న సర్పంచ్ వాసం కన్నయ్య అధ్యక్షతన జరిగిన గ్రామసభలో గ్రామ సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి 8 కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు లోడిసంస్థ సహకారంతో, గ్రామస్థుల శ్రమదానంతో మేడివాగుపై పక్కారోడ్డు నిర్మించాయి. అధికారుల సహకారంతో మద్యపాన నిషేధం అమలులో ఉన్నది. వందశాతం అక్షరాస్యత సాధించారు. గ్రామ జనాభాకు సరిపడా మినరల్ ప్లాంట్ ఏర్పాటు చేసుకున్నారు. గ్రామంలో బాలకార్మికులు లేకుండా చేశారు. పిల్లలందరిని బళ్ళలో చేర్చారు. గిరిజనులు సాధించిన ఈ అభివృద్ధిని చూసి అంతర్జాతీయ గూగుల్ ఆర్గ్ సంస్థ ఈ గ్రామాన్ని ఉత్తమగ్రామ పురస్కార్‌కు ఎంపిక చేసింది.

అ) కొండాపూర్ ఎక్కడ ఉన్నది?

______________________________

ఆ) గ్రామపంచాయితీ ఎప్పుడు ఏర్పడింది?

______________________________

ఇ) గ్రామ సర్పంచ్ ఎవరు?

______________________________

ఈ) పక్కా రోడ్డు ఎవరి సహకారంతో, ఎవరు నిర్మించారు?

______________________________

ఉ) గ్రామ ప్రజలు సాధించిన విజయాలు ఏవి?

______________________________

ఊ) ఈ పేరాకు శీర్షిక ఏం పెట్టవచ్చు? ఎందుకు?

______________________________

**2) కింది పేరాను చదువండి. సరైన సమాధానంను పట్టికలో రాయండి.**

భరతుని అభ్యర్థన మేరకు శ్రీరాముడు పాదుకలను అనుగ్రహించాడు. అప్పుడు భరతుడు "అన్నా! ఈ పాదుకల మీదనే రాజ్యపాలనా భారాన్ని ఉంచుతాను. ఈ పదునాలుగు సంవత్సరాలు నేను కూడా జటలను ధరించి నారచీరలు కట్టి, వనవాస నియమాలతో, నగరం వెలుపల ఉంటాను. పదునాల్గవ సంవత్సరం కాగానే నీ దర్శనం కాకుంటే అగ్నిప్రవేశం చేస్తానన్నాడు. సరేనన్నాడు శ్రీరాముడు. ఆదర్శ సోదరభావమంటే ఇది. భరతుడు నందిగ్రామం చేరుకొని పాదుకలకు పట్టాభిషేకం చేశాడు.

| | |
|---|---|
| అ) పట్టాభిషేకం జరిగింది. | |
| ఆ) ఆదర్శ సోదరభావం. | |
| ఇ) భరతుడు శ్రీరాముని వద్ద పొందినది. | |
| ఈ) అగ్నిప్రవేశం చేస్తానన్నది. | |
| ఉ) భరతునికి పాదుకలు ఒసగినది. | |

## మూల్యాంకన ప్రశ్నలు

**1) కింది పేరాను చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబును గుర్తించి బ్రాకెట్లలో రాయండి.**

పాండవుల వనవాసం పుష్కరకాలం పూర్తయింది. జూదనియమం ప్రకారం ఒక సంవత్సరం అజ్ఞాతవాసం కూడా చేయాల్సి ఉంది. అందుకు విరాట దేశం సురక్షితమైనదని భావించి మారువేషాలతో, పేర్లు మార్చుకొని కంకుభట్టు అనే బ్రాహ్మణుడిగా ధర్మరాజు, వంటవాడిగా భీముడు వలలుడు అనే పేరున సిద్ధమయ్యారు. బృహన్నలగా అర్జునుడు నాట్యాచార్యుడయ్యాడు. దామగ్రంధి అనే గుర్రాల కాపరిగా, తంత్రీపాలుడు అనే ఆవులకాపరిగా నకుల సహదేవులు విరాటుని కొలువులో చేరారు. ద్రౌపది విరాటుని భార్య సుధేష్ణకు సైరంధ్రి అనే పేరున సేవకురాలిగా చేరింది.

అ) సహదేవుని మారుపేరు? ( )

A) దామగ్రంధి B) విరాటుడు C) నకులుడు D) తంత్రిపాలుడు

ఆ) విరాటుని భార్య పేరు? ( )

A) ద్రౌపది B) సైరంధ్రి C) సుధేష్ణ D) బృహన్నల

ఇ) పాండవులు అజ్ఞాతవాసంలో గడిపింది? ( )

A) అరణ్యంలో B) హస్తినాపురంలో C) విరాటరాజ్యంలో D) వనంలో

ఈ) గుర్రాల కాపరి? ( )

A) ధర్మరాజు B) భీముడు C) సహదేవుడు D) నకులుడు

ఉ) సైరంధ్రి పాత్రధారి? ( )

A) ద్రౌపది B) సుధేష్ణ C) విరాటుడు D) అర్జునుడు

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

**పాఠం పేరు : 4. కొత్తబాట** **37వ కృత్యపత్రము**

### అభ్యాస ప్రశ్నలు

**I. స్వీయరచన**

**1) కింది ప్రశ్నకు జవాబును రాయండి.**

అ) పాఠం ఆధారంగా పల్లెల్లో వచ్చిన మార్పులను విశ్లేషిస్తూ రాయండి.

## మూల్యాంకన ప్రశ్నలు

**1) కింది ప్రశ్నకు జవాబును రాయండి.**

అ) 'ఇంతకంటె కొత్తబాట ఇంగెట్లుంటది? యాడుంటది? అనే భావనకు అక్క ఎందుకు వచ్చి ఉంటుంది? వివరించండి.

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

**పాఠం పేరు : 4. కొత్తబాట** **38వ కృత్యపత్రము**

### అభ్యాస ప్రశ్నలు

**I. సృజనాత్మకత**

1) కింది ప్రశ్నకు జవాబును రాయండి.

అ) పల్లె సౌందర్యాన్ని వర్ణిస్తూ పది పంక్తుల వచన కవిత రాయండి.

# మూల్యాంకన ప్రశ్నలు

**1) కింది ప్రశ్నకు జవాబును రాయండి.**

అ) పల్లెల్లో పచ్చని పంటపొలాల్ని వర్ణిస్తూ పది పంక్తుల వచన కవిత రాయండి.

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

**పాఠం పేరు : 4. కొత్తబాట** **39వ కృత్యపత్రము**

### అభ్యాస ప్రశ్నలు

**I. పదజాలం**

**1) కింది వాక్యాల్లో గీతగీసిన పదాలను సొంతవాక్యాల్లో ఉపయోగించండి.**

అ) ఉపాధ్యాయుడు చెప్పే పాఠాన్ని చెవివారిచ్చి వినాలి.

______________________________

ఆ) చిరుతపులులు గవిన్లలో నివసిస్తాయి.

______________________________

ఇ) కుటిలవాజితనం పనికిరాదు.

______________________________

ఈ) మా ఊరి పొలిమేర లో పంటపొలాలున్నాయి.

______________________________

**2) కింది వాక్యాల్లో పర్యాయపదాల కింద గీత గీయండి.**

అ) రోజూ పెయి కడుక్కోవాలి. లేకపోతే మేను వాసన వస్తుంది. దేహం నిండా ఈగలు ముసురుతాయి.

ఆ) మనుషులు నీళ్ళు దొరికె తావుల్ల నివసిస్తారు. సరుకులు అమ్మే చోటులకు దగ్గరుంటారు. అందమైన ప్రదేశాలను ఇష్టపడతారు.

**3) కింది పట్టిక నుండి ప్రకృతి, వికృతులను వేరుచేసి రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| సముద్రం | అదెరువు | శిఖ | విద్య | పైనం |
| విద్దె | ప్రయాణం | సంద్రం | సిగ | ఆధారం |

______________ ______________ ______________ ______________

______________ ______________ ______________ ______________

**4) కింది జాతీయాలను ఏ అర్థంలో వాడుతారో తెలపండి.**

| | |
|---|---|
| నక్షత్రకుడు | వెంబడిపడి పీడించేవాడు అనే అర్థంలో వాడుతారు |
| నిండుకొన్నవి | |
| దడిగట్టు | |
| నిప్పుకలుసెరుగంగ | |

## మూల్యాంకన ప్రశ్నలు

**1) కింది వాక్యాల్లో గీతగీసిన పదాలను సొంతవాక్యాల్లో ఉపయోగించండి.**

అ) ప్రశ్నపత్రం కఠినంగా ఉండడంతో ఒక్కసారిగా నాకు దిమ్మతిరిగింది.

______________________________

ఆ) గురువులపట్ల శిష్యులు అణిగిమణిగి ఉండాలి.

______________________________

ఇ) చిన్నపిల్లలు తమకు నచ్చినదానికోసం మొండిపట్టు పడతారు.

______________________________

ఈ) నమ్మినవారికి పంగనామం పెట్టడం ద్రోహుల లక్షణం.

______________________________

**2) గీత గీసిన పదాలకు సరైన పర్యాయపదాలను గుర్తించి రాయండి.**

అ) పూలతోటలు సొంపుగా ఉంటాయి. (    )

A) సౌందర్యం, సుకుమారం B) పువ్వు, పుష్పం

C) ఇష్టం, ప్రియం D) అందం, సౌందర్యం

ఆ) సీతారాములు అడవి బాట పట్టారు. (    )

A) అరణ్యం, కాన B) మార్గం, దారి C) బాణం, శరం D) జింక, లేడి

ఇ) కాలుకు రొంపి అంటుతే కడుక్కోవాలి. (    )

A) దుమ్ము, ధూళి B) బంక, జిగురు C) బురద, పంకం D) మట్టి, మన్ను

ఈ) అడవిలో మాన్లు తరిగిపోతున్నాయి. (    )

A) చెట్లు, వృక్షాలు B) జంతువులు, మృగాలు C) పక్షులు, ఖగములు D) రాళ్ళు, రప్పలు

**3) గీత గీసిన పదాలకు సరైన పర్యాయపదాలను గుర్తించి రాయండి.**

అ) 'స్తంభం' పదానికి వికృతి పదం ఏది? (    )

A) కంబం B) తంబం C) స్తంబం D) డంబం

అ) 'ఎద' కు ప్రకృతి పదం గుర్తించండి. (    )

A) ఎడద B) మది C) హృదయం D) డెందం

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

**పాఠం పేరు : 4. కొత్తబాట** **40వ కృత్యపత్రము**

### అభ్యాస ప్రశ్నలు

**I. వ్యాకరణాంశాలు**

**1) కింది పదాలను విడదీసి రాసి సంధి పేరు రాయండి.**

అ) ప్రాణాలు గోల్పోవు = ________ + ________ = ________

ఆ) మూటఁగట్టు = ________ + ________ = ________

ఇ) ఆసువోయుట = ________ + ________ = ________

ఈ) కాలుసేతులు = ________ + ________ = ________

ఉ) పూచెనుగలువలు = ________ + ________ = ________

**2) వృద్ధి సంధిని గుర్తించండి.**

**కింది పదాలను విడదీయండి.**

అ) రసైక = రస + ఏక = ( అ + ఏ = ఐ )

ఆ) వసుధైక = ________ + ________ = (  )

ఇ) దివ్యైరావతం = దివ్య + ఐరావతం = ( అ + ఐ = ఐ )

ఈ) దేశైశ్వర్యం = ________ + ________ = (  )

ఉ) ఘనౌషధి = ఘన + ఓషధి = ( అ + ఓ = ఔ )

ఊ) మహౌషధి = ________ + ________ = (  )

ఋ) రసౌచిత్యం = రస + ఔచిత్యం = ( అ + ఔ = ఔ )

ఎ) దివ్యౌషధం = ________ + ________ = (  )

*పైన ఇచ్చిన పదాలను విడదీసిన విధానం చూసి గ్రహించాల్సిన అంశాలు :*

- అ కారానికి ఏ, ఐ లు పరమైనప్పుడు ఐ వస్తుంది. అట్లే అ కారానికి ఓ, ఔ లు పరమైనప్పుడు ఔ వస్తుంది. ఇందులో ఐ, ఔ లను వృద్ధులు అంటారు.

**సూత్రం :** అకారానికి (అ, ఆ) ఏ, ఐ లు పరమైతే ఐ కారం, ఓ, ఔ లు పరమైతే ఔ కారం ఏకాదేశంగా వచ్చే సంధి 'వృద్ధి సంధి'.

# మూల్యాంకన ప్రశ్నలు

**1) కింది పదాలను విడదీసి రాసి సంధి పేర్లను రాయండి.**

అ) 'పొట్టాపతి' పదం సంధి విడదీస్తే ( )

A) పొట్ట + ఆపతి B) పొట్టు + ఆపతి C) పొట్టా + పతి D) పొట్టా + ఆపతి

ఆ) 'బాటేసినం' పదంలో జరుగుతున్న సంధి... ( )

A) ఉత్వసంధి B) ఇత్వసంధి C) అత్వసంధి D) గసడదవాదేశసంధి

ఇ) పెండ్లి + చూపులు సంధిగా మారిస్తే ( )

A) పెండ్లిచూపులు B) పెండ్లిసూపులు C) పెండ్లిజూపులు D) పెళ్లిసూపులు

ఈ) 'రెండంతస్తులు' సంధి విడదీయండి. ( )

A) రెండ+అంతస్తులు B) రెండం+తస్తులు C) రెండు+అంతస్తులు D) రెండంత+ఆస్తులు

ఉ) 'వన్నెలు వద్దుంది' పదంలో జరుగుతున్న సంధి. ( )

A) సరళాదేశసంధి B) గసడదవాదేశసంధి C) ఉత్వసంధి D) త్రికసంధి

**2) కింది వృద్ధిసంధి పదాలను విడదీసి, కలిపి రాయండి.**

అ) 'ఏకైక' సంధి విడదీసిన రూపం ( )

A) ఏక+ఏక B) ఏక+ఐక C) ఏ+ఏక D) ఏకై+క

ఆ) అ కారానికి ఏ, ఐ లు పరమైనప్పుడు ఏకాదేశంగా వచ్చేది? ( )

A) ఏ B) ఓ C) ఔ D) ఐ

ఇ) దేశ + ఔన్నత్యం కలిపి రాస్తే... ( )

A) దేశైన్నత్యం B) దేశౌన్నత్యం C) దేశోన్నత్యం D) దేశఔన్నత్యం

ఈ) 'ఐ, ఔ' లను ఇలా అంటారు. ( )

A) గుణాలు B) త్రికములు C) అనునాసికాలు D) వృద్ధులు

ఉ) అ కారానికి ఏ, ఐ లు పరమైనప్పుడు ఐ కారము, ఓ, ఔ లు పరమైనప్పుడు ఔ కారము వచ్చు సంధి

( )

A) వృద్ధిసంధి B) గుణసంధి C) అత్వసంధి D) గసడదవాదేశసంధి

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

# పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

# పాఠము: 5. నగర గీతం

**బోధనా పీరియడ్ల సంఖ్య : 12** **కృత్యపత్రాల సంఖ్య : 10**

---

## ఈ పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు - అభ్యసన ఫలితాలు

**I. అవగాహన ప్రతిస్పందన**

- పాఠం చదివి కవితా పంక్తులలో దాగిన అంతరార్థాన్ని రాయగలగడం,

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత**

**స్వీయరచన**

- పల్లెకు, నగరానికి గల తేడాలు రాయగలగడం, మనిషి నగర జీవితాన్ని వివరించగలగడం, పాఠం సారాంశాన్ని పది పంక్తులలో రాయగలగడం.

**సృజనాత్మకత**

- పది పంక్తుల వచన కవిత రాయగలగడం. ఇచ్చిన అంశంపై కరపత్రం రాయగలగడం.

**III. భాషాంశాలు (పదజాలం)**

- గీతగీసిన పదాలకు అర్థాలు రాయగలగడం, పర్యాయపదాలతో వాక్యాలు రాయగలగడం.

**వ్యాకరణాంశాలు**

- కవితలోని అలంకారాలను గుర్తించగలగడం.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

# పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

## పాఠం పేరు : 5. నగర గీతం 41వ కృత్యపత్రము

## I. అవగాహన - ప్రతిస్పందన

**1) కింది కవితను చదివి ప్రశ్నలను పూరించండి.**

చాటుమాటుగా అర్ధాంగి చేటలో కన్నీళ్లు చెరుగుతున్నప్పుడు
సంసారం బరువెంతో సమీక్షించగలిగినవాణ్ణి
ఆకుపచ్చని చెట్టు, ఆహ్లాదభరితమైన వాతావరణమేమి లేకుండానే
పగలూరాత్రి ఆస్బెస్టాస్ రేకులకింద పడి ఎంత వేడెక్కినా
మాడిపోకుండా ఉండగల్గిన మానవాతీతుణ్ణి
నరకప్రాయమైన నగర నాగరికతను నరనరానా జీర్ణించుకున్నవాణ్ణి
రోజుకో రెండు కవితా వాక్యాల్ని రాయలేనా...
అది మనకు పెన్నుతో పెట్టిన విద్య... అఫ్‌కోర్సు...
కవిత్వం ఎంత నిత్యనూతనంగా వెలికి వచ్చినా
రాసిన ప్రతిదీ ఆణిముత్యం కాదని అందరికి తెలుసు

- *అలిశెట్టి ప్రభాకర్*

అ) 'చాటుమాటుగా అర్ధాంగి చేటలో కన్నీళ్ళు చెరుగుతున్నప్పుడు' వాక్యం ద్వారా మీరేం గ్రహించారు?

ఆ) కవి నివాసం ఎట్లా ఉన్నది?

ఇ) నగర నాగరికతను నరకప్రాయమని కవి ఎందుకు అని ఉంటాడు? దానిపై మీ అభిప్రాయాలు చెప్పండి.

ఈ) కవితాత్మక వాక్యాలు చదివారు కదా! ఈ కవి గురించి మీకు ఏమర్థమైంది?

## II. స్వీయరచన

**1) కింది ప్రశ్నకు ఐదేసి వాక్యాల్లో జవాబును రాయండి.**

అ) నగరగీతం పాఠ్యభాగ కవి గురించి రాయండి.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

## పాఠం పేరు : 5. నగర గీతం 42వ కృత్యపత్రము

---

**I. అవగాహన - ప్రతిస్పందన**

**1) కింది పేరాను చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులను రాయండి.**

ఆధునిక కాలంలో మనుషులంతా నగరాల్లో జీవించాలని కోరుకుంటున్నారు. మరోవైపు పల్లెల్లో ఉపాధి అవకాశాలు తగ్గడంతో బతుకుతెరువుకోసం నగరాలకు వలసలు పెరిగాయి. నగరంలోని అనుకూలాంశాలన్నింటిని వినియోగించుకోవాలనే కోరికతో మనుషులు నగరంలో ఉండడానికి తాపత్రయపడుతున్నారు. దీనితో అనేక నగరాలు అత్యధిక జనాభాతో కిక్కిరిసిపోతున్నాయి. చాలా సమస్యలు పెరిగిపోయాయి. ప్రపంచీకరణ ప్రభావంతో నగరం శరవేగంగా తన రూపం మార్చుకుంటున్నది. సామాన్యుడికి అందనంత దూరంగా కదిలిపోతున్నది. మధ్యతరగతికి అంతుచిక్కని ప్రాంతంగా మారిపోయింది.

అ) నగరాలకు వలసలు పెరగడానికి కారణం ఏమిటి?

జ. ______________________________

ఆ) నగర జనాభా ఎందుకు పెరిగిపోతుంది?

జ. ______________________________

ఇ) నగరం రూపం మారిపోవడానికి గల కారణమేమిటి?

జ. ______________________________

**2) కింది ప్రశ్నకు జావాబును రాయండి.**

అ) 'నగర గీతం' పాఠం ఏ ప్రక్రియకు చెందినది? వివరించండి.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

## పాఠం పేరు : 5. నగర గీతం 43వ కృత్యపత్రము

---

I. అవగాహన - ప్రతిస్పందన

1) కింది కవితా పంక్తులను చదివి ఖాళీలను పూరించండి.

నగారా మోగిందా
నయాగరా దుమికిందా
నాలుగురోడ్ల కూడలిలో ఏమది?
అదే, నగరారణ్యహోరు
నరుడి జీవనఘోష

తల్లి ఒడివంటి
పల్లెసీమల్నొదిలి
తరలివచ్చిన పేదరైతులూ
ఇనప్పెట్టెల్లాంటి
ఈ పట్టణాల్లో
ఊపిరాడని మీ బతుకులూ

నగరంలో ప్రతిమనిషి
పఠనీయ గ్రంథమే
మరి నీ బతుకు
పేజీలు తిరగేసేదెవరో!

అ) పల్లె సీమలను కవి ______________________ తో పోల్చాడు.

ఆ) ఇనప్పెట్టెలతో పోల్చబడినవి ______________________ .

ఇ) నగారా, నయగారా లతో కవి ______________________ ను పోల్చాడు.

ఈ) పఠనీయ గ్రంథంగా పై కవితలో ______________________ ను పేర్కొన్నారు.

## II. స్వీయరచన

**1) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులను రాయండి.**

అ) పల్లెసీమల్ని కవి తల్లిఒడితో ఎందుకు పోల్చాడు?

________________________________________

________________________________________

________________________________________

________________________________________

________________________________________

ఆ) పట్టణాలను 'ఇనప్పెట్టెలు' అని అనడంలో కవి ఉద్దేశం ఏమై ఉంటుంది?

________________________________________

________________________________________

________________________________________

________________________________________

________________________________________

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

# పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

## పాఠం పేరు : 5. నగర గీతం 44వ కృత్యపత్రము

---

**I.** అవగాహన - ప్రతిస్పందన

1) **కింది కవితా పంక్తులు చదివి బహుళైచ్ఛిక ప్రశ్నలకు సమాధానం రాయండి.**

ఉదయమే
బస్సుల్లో రిక్షాల్లో
పేవ్‌మెంట్లపై విరబూసిన
కాన్వెంటు పువ్వుల సందడి
రాలే చదువుల పుప్పొడి!

సిటీ అంటే అన్నీ
బ్యూటీ బిల్డింగ్‌లు కావు
అటు భవంతులూ ఇటు పూరిళ్ళూ
దారిద్ర్యం, సౌభాగ్యం సమాంతర రేఖలు!

ఇది వెరైటీ సమస్యల మనుష్యుల
సమ్మేళన కోలాహలం!
ఎంతచేసినా ఎవరికీ
తీరిక దక్కదు కోరిక చిక్కదు

**కింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సమాధానం రాయండి.**

అ) కవి చెప్పిన కాన్వెంటు పువ్వులు ( )

A) బస్సులు B) రిక్షాలు C) పిల్లలు D) చదువులు

ఆ) సిటీ అంటే… ( )

A) బిల్డింగులు B) పూరిళ్ళు C) బిల్డింగులు మరియు పూరిళ్ళు D) రోడ్లు

ఇ) కవి సమాంతర రేఖలు అని వేటిని అన్నాడు? ( )

A) పల్లె, పట్టణం B) దారిద్రం, సౌభాగ్యం

C) బిల్డింగులు, భవంతులు D) పూరిళ్ళు, దారిద్ర్యం

ఈ) కాన్వెంటు పువ్వుల నుండి రాలే పుప్పొడి ఏది? ( )

A) దారిద్ర్యం B) సౌభాగ్యం C) సమస్యలు D) చదువులు

## II. స్వీయరచన

**1) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులను రాయండి.**

అ) పేవ్‌మెంట్లపై విరబూసిన కాన్వెంటు పువ్వుల సందడి అని కవి ఎవరి గురించి అన్నాడు? దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?

________________________________________________

________________________________________________

________________________________________________

________________________________________________

________________________________________________

అ) 'సిటీ అంటే అన్నీ బ్యూటీ బిల్డింగ్‌లు మాత్రమే కావు' ఇది వాస్తవమేనా? ఎందుకు?

________________________________________________

________________________________________________

________________________________________________

________________________________________________

________________________________________________

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు
# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)
# పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

## పాఠం పేరు : 5. నగర గీతం 45వ కృత్యపత్రము

**I. అవగాహన - ప్రతిస్పందన**

1) **కింది కవితా పంక్తులను చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులను రాయండి.**

మెర్క్యూరీ నవ్వులు, పాదరసం నడకలు
కొందరికి రెండు కాళ్ళు
రిక్షావాళ్ళకి మూడుకాళ్ళు
ఉన్నవాళ్ళకి నాలుక్కాళ్ళు!

నగరంలో అన్నిపక్కలా
సారించాలి మన చూపులు
మహానగరాల రోడ్లకి
మరణం నాలుగువైపులు!

నగరం మహావృక్షంమీద
ఎవరికి వారే ఏకాకి!
నగరం అర్థంకాని రసాయనశాల!
నగరం చిక్కువీడని పద్మవ్యూహం!!

అ) ధనవంతులు కార్లలో తిరుగుతారు అని అర్థం వచ్చే కవితా పంక్తి ఏది?

________________________________

ఆ) నగరాన్ని కవి వేనితో పోల్చాడు.

________________________________

ఇ) నగరాన్ని కవి పద్మవ్యూహం అని ఎందుకు అని ఉంటాడు.

________________________________

ఈ) నగరంలో కృత్రిమమైన నవ్వులను సూచించే పదం ఏది?

________________________________

## II. స్వీయరచన

**1) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులను రాయండి.**

అ) రెండు కాళ్ళు, మూడు కాళ్ళు, నాలుగు కాళ్ళు అని కవి అనడంలో ఉద్దేశం ఏమిటి?

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

అ) 'మహానగరాల రోడ్లకి మరణం నాలుగువైపులు" అంటే ఏమిటి?

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

ఇ) నగరాన్ని రసాయనశాల అనీ, పద్మవ్యూహం అనీ కవి అనడంలో ఉద్దేశం ఏమై ఉంటుంది?

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21


**పాఠం పేరు : 5. నగర గీతం** **46వ కృత్యపత్రము**

### అభ్యాస ప్రశ్నలు

**I. అవగాహన - ప్రతిస్పందన**

**1) కింది వచన కవితను చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులను రాయండి.**

నా జ్ఞాపకాల్లో గూడు కట్టుకొన్న మమతల ముల్లె
మలిన మెరుగని మట్టి మనుషుల ఎదమల్లె నా పల్లె!

చుట్టూ బాంధవ్యాల పాతాళ గరిగె నా పల్లె
అనుబంధాల పెరుగు గురిగి నా పల్లె!

తనువంతా తంగేడు పూలు పేర్చుకొన్న బతుకమ్మ
కాపురాజయ్య గీతల్లో బోనాలెత్తిన పల్లెపడతి బొమ్మ

అసోయ్ దూలాల పీరీల పండుగ
అలాయ్ బలాయ్‌ల దసరా పండుగ
ఆటల అల్లిబిల్లి జూలా నా పల్లె!
నా పల్లెలో మా ఇళ్ళు
ఊరంతటికి ఆనందాల్ని పంచే లోగిళ్ళు!

అ) కవితలోని ప్రాస పదాలను గుర్తించి రాయండి.

______________________________

ఆ) కవితలో కవి ఏయే పండుగలు ప్రస్తావించాడు?

______________________________

ఇ) మనుషుల నడుమ బాంధవ్యాలను కవి వేటితో పోల్చాడు?

______________________________

ఈ) ఈ కవితకు శీర్షిక పెట్టండి. ఎందుకు ఆ శీర్షిక ఎందుకు పెట్టారో వివరించండి.

______________________________

**2) కింది పేరాను చదువండి. ఇచ్చిన వాక్యాలలో తప్పొప్పులను '×', '✓' లతో గుర్తించండి.**

పంచవటిలో జీవనం ప్రశాంతంగా గడుస్తున్నది. ఒకనాడు శ్రీరాముడు పురాణ కథా ప్రసంగంలో ఉన్నాడు. ఇంతలో శూర్పణఖ అనే రాక్షసి అక్కడకు వచ్చింది. ఈమె రావణాసురుడి చెల్లెలు శ్రీరాముని సౌందర్యానికి ముగ్దురాలైంది. తనను చేపట్టమన్నది. తమ మధ్య అడ్డుగా ఉన్న సీతాలక్ష్మణులను చంపి తింటానన్నది. శ్రీరాముడు పరిహాసంగా లక్ష్మణుడి దగ్గరకు వెళ్ళమన్నాడు. లక్ష్మణుడు తాను అన్నకు దాసుడనని, తనతో ఉంటే శూర్పణఖ కూడా దాస్యం చేయవలసి వస్తుందని శ్రీరాముణ్ణి చేరడమే సబబని సమాధానం ఇచ్చాడు. శ్రీరాముని వైపు తిరిగింది శూర్పణఖ. సీత ఉండడం వలననే తనను నిరాకరిస్తున్నాడని అట్టుడికిపోయింది. సీతాదేవి అడ్డు తొలగించుకోవాలని ఆమెపై దాడికి దిగింది.

అ) సీతారాములు పంచవటిలో జీవిస్తున్నారు. ( )

ఆ) సీతాదేవి శూర్పణఖపై దాడికి దిగింది. ( )

ఇ) లక్ష్మణుడు శ్రీరాముని దాసుడు. ( )

ఈ) రావణాసురుడి భార్య శూర్పణఖ ( )

ఉ) సీతాలక్ష్మణులను శూర్పణఖ చంపితింటానన్నది. ( )

## మూల్యాంకన ప్రశ్నలు

**1) కింది పేరాను చదువండి. ఐదు ప్రశ్నలను తయారుచేయండి.**

తెలుగు సాహిత్య చరిత్రలో లఘు కవితా రూపానికి శతాబ్దాల నుండి ఆదరణ ఉన్నది. ముఖ్యంగా ద్విపదలతో తొలిసారి కావ్యం రాసిన పాల్కురికి సోమన 'అల్పాక్షరముల ననల్పార్థ రచన కల్పించుటయగాదె కవి వివేకంబు' అన్నాడు. ఈ మహాకవి లఘురూప కవితను ఆదరించడమే కాదు అందులో సామాన్యుల కథలను అతి సామాన్యుల మనోభావాలను అసలైన తెలుగు భాషలో చిత్రించి చరితార్థుడయ్యాడు. అంటే 12వ శతాబ్దంలోనే సామాన్య ప్రజల గురించి రాస్తేనే సాహిత్య ప్రయోజనం నెరవేరుతుందనే ముందు చూపును ప్రదర్శించినవాడు సోమన. సోమన రాసిన వృషాధిప శతకమే తెలుగులో తొలిశతకము.

అ) ______________________________

ఆ) ______________________________

ఇ) ______________________________

ఈ) ______________________________

ఉ) ______________________________

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

**పాఠం పేరు : 5. నగర గీతం** **47వ కృత్యపత్రము**

### అభ్యాస ప్రశ్నలు

I. స్వీయరచన

1) కింది ప్రశ్నకు జవాబును రాయండి.

అ) నేడు నగర జీవనం ఎందుకు సంక్లిష్టంగా మారిందో విశ్లేషించండి.

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

## మూల్యాంకన ప్రశ్నలు

**1) కింది ప్రశ్నకు జవాబును రాయండి.**

అ) నగర గీతం పాఠం సారాంశాన్ని మీ సొంతమాటలలో రాయండి.

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

**పాఠం పేరు : 5. నగర గీతం** **48వ కృత్యపత్రము**

### అభ్యాస ప్రశ్నలు

**I. సృజనాత్మకత**

**1) కింది ప్రశ్నకు సృజనాత్మకంగా జవాబును రాయండి.**

అ) నగరంలోని అనుకూల అంశాలపై కవిత రాయండి.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

## మూల్యాంకన ప్రశ్నలు

**1) కింది ప్రశ్నకు సృజనాత్మకంగా జవాబును రాయండి.**

అ) పాఠశాల గొప్పదనాన్ని తెలియచెప్పుతూ పది పంక్తుల కవిత రాయండి.

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

**పాఠం పేరు : 5. నగర గీతం** **49వ కృత్యపత్రము**

### అభ్యాస ప్రశ్నలు

**I.** పదజాలం

**1)** కింది పదాలకు అర్థాలు రాయండి.

అ) నగారా =

ఆ) సందడి =

ఇ) ఘోష =

ఈ) పఠనీయ గ్రంథం =

**2)** కింది పదాలకు పర్యాయపదాలు రాసి వాటితో వాక్యాలు రాయండి.

అ) నరుడు ఆ) అరణ్యం ఇ) రైతు ఈ) పువ్వు

ఉ) మరణం ఊ) వాంఛ ఎ) వృక్షం ఏ) పల్లె

### మూల్యాంకన ప్రశ్నలు

**1)** కింది పదాలకు అర్థాలు రాయండి.

అ) అరణ్యం =

ఆ) దారిద్ర్యం =

ఇ) సౌభాగ్యం =

**2)** కింది పదాలకు పర్యాయపదాలు రాసి వాటితో సొంతవాక్యాలు రాయండి.

అ) మనిషి : ______________________

ఆ) పక్క : ______________________

ఇ) కోరిక : ______________________

ఈ) తల్లి : ______________________

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

# 10వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

## పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు (లెవల్-2) - 2020-21

## పాఠం పేరు : 5. నగర గీతం 50వ కృత్యపత్రము

---

### అభ్యాస ప్రశ్నలు

**I.** వ్యాకరణాంశాలు

**1)** కింది కవితాభాగాల్లోని అలంకారాన్ని గుర్తించండి.

అ) నగారా మోగిందా
నయాగరా దుమికిందా

ఆ) కొందరికి రెండు కాళ్ళు
రిక్షావాళ్ళకి మూడు కాళ్ళు
ఉన్నవాళ్ళకి నాలుక్కాళ్ళు

**2)** కింది పద్యాలలోని అలంకారాలను గుర్తించండి.

అ) అడిగెద నని కదువడిఁ జను
నడిగినఁదను మగుడ నుడుగఁడని నడ యుడుగున్
వెడవెడ చిడిముడి తడఁబడ
నడుగిడు నడుగిడదు జడిమ నడుగిడు నెడలన్

ఆ) రంగదరాతిభంగ; ఖగరాజతురంగ; విపత్పరంపరో
త్తుంగ తమఃపతంగ; పరితోషితరంగ; దయాంతరంగ; స
త్సంగ; ధరాత్మజా హృదయ సారస భృంగ; నిశాచరాబ్జ మా
తంగ; శుభాంగ! భద్రగిరి దాశరథీ! కరుణాపయోనిధీ!

**3)** ఉపమేయానికి, ఉపమానానికి భేదం (తేడా) ఉన్నా, లేనట్లు చెపితే అది రూపకాలంకారం.

ఉదా॥ ఉపాధ్యాయుడు <u>జ్ఞానజ్యోతులను</u> ప్రకాశింపజేస్తాడు. ఇటువంటివి మీ పాఠంలో వెతికి రాయండి,

అ) ______________________________

ఆ) ______________________________

# మూల్యాంకన ప్రశ్నలు

**1) కింది కవితా భాగాల్లోని అలంకారాన్ని గుర్తించండి.**

అ) నగరం అన్ని పక్కలా సారించాలి మన చూపులు

మహానగరం రోడ్లకి మరణం నాలుగు వైపులు

ఆ) పల్లె సీమల్నొదిలి తరలివచ్చిన పేదరైతులు

ఇనప్పెట్టెల్లాంటి పట్టణాల్లో ఊపిరాడని మీ బతుకులు

**2) కింది వాక్యాలలో రూపక అలంకారం గుర్తించండి.**

అ) నగర మహావృక్షం మీద ఎవరికి వారే ఏకాకి.

ఆ) తీరిక దక్కదు

కోరిక చిక్కదు

ఇ) మెర్క్యురీ నవ్వులు

పాదరసం నడకలు

ఈ) అదే నగరారణ్య హోరు నరుడి జీవన ఘోష